నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 07 ఫిబ్రవరి 2025 పేజీలు 8





# ద్వైత సిద్ధాంతి శ్రీ మద్వాచార్యులు

- శ్రీమఠంలో ఘనంగా మద్వనవమి వేడుకలు
- స్వర్ణరథం పై మద్వాచార్యుల చిత్రపటం ఊరేగింపు



స్వర్ణరథం పై చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

**మంత్రాలయం, (ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్ (ప్రతినిధి) :** ద్వైతసిద్ధాంతాన్ని దక్షిణ భారత దేశంలో ఎంతో ప్రముఖ్యతను పెంచడానికి శ్రీ మద్వాచారులు కృషి చేశారని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. మాఘ శుద్ధ నవమి అయిన శుభదినంగా గురువారంశ్రీ రాఘువేంద్రస్వాముల కోవెల అయిన శ్రీమఠంలో మిగతా 2లో

## రహదారి భద్రత

# మనందరి బాధ్యత..!

- ప్రణాళికాబద్ధంగా రోడ్డు ప్రమాణాలు తగ్గించేందుకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటాం..
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** రహదారి భద్రత మనందరి బాధ్యత అని ప్రణాళిక బద్ధంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్‌లు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం హెల్మెట్ ధరించడంపై జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్,ఎస్పీలు హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరు

- మురళీకృష్ణ పార్టీ ఆస్తులను కబ్జా చేస్తున్నారన్న లక్ష్మీనరసింహాయాదవ్
- అలాంటిదేమీ లేదని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న మురళీకృష్ణ
- వీధికెక్కిన విభేదాలు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా కాంగ్రెస్‌పార్టీ రోడ్డున పడింది. కర్నూలు నగరం నడిబొడ్డున ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంపై ఆధిపత్యం కోసం పార్టీ నేతలు వీధికెక్కారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ నంద్యాల జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహయాదవ్ మధ్య అగ్గి రాజుకుంది. కాంగ్రెస్ పార్టీ ఆస్తులను మురళీకృష్ణ కబ్జా చేసారని లక్ష్మీనరసింహయాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనే విలేకరుల సమావేశం పెట్టి మరీ ఆరోపించడం సంచలనం సృష్టించింది. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురళీకృష్ణ తానేమీ కబ్జా చేయలేదని, బ్యాంకు ఖాతా కెవైసి చేయించేందుకు ఒక సొసైటీ రిజిష్టర్ చేయించానని వివరణ ఇచ్చారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీలో పార్టీ కార్యాలయంపై ఆధిపత్యం కోసం పోరు జరగడం, కార్యాలయం వేదికగా ఆరోపణలు చేసుకోవడంతో పార్టీ పరువు బజారున పడ్డట్లయింది. గత కొన్ని రోజులుగా మాజీ డిసిసి అధ్యక్షుడు బాబు రావు ప్రస్తుత మిగతా 2లో



మురళీకృష్ణ పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న డిసిసి మాజీ అధ్యక్షుడు బాబురావు



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు మురళీకృష్ణ

### స్వయం ఉపాధి పథకాల మంజూరు పై

# అవగాహన కల్పించండి

- వచ్చిన దరఖాస్తులను వెంటనే పరివీలన చేయండి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిథి :** అర్హులైన బిసి లబ్ధిదారులకు స్వయం ఉపాధి పథకాల యూనిట్ల మంజూరుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా ఆదేశించారు. గురువారం దరఖాస్తుల మంజూరుపై మున్సిపల్ కమీషనర్‌లు,ఎంపిడిఓలతో మిగతా 2లో

### దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ..

# కారు ట్రాక్టర్ ఢీ ..

- ప్రమాదంలో ఒక మహిళ చిన్నారి మృతి.. ఆరుగురికి గాయాలు
- కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ఆర్డీవో, ఓర్వకల్లు తాహశీల్దార్

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఓర్వకల్లు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వస్తున్న ట్రాక్టర్ కారును ఢీకొనడంతో కారులో మిగతా 2లో





# మంత్రుల పనితీరు ర్యాంకింగ్‌లో నెంబర్-1 ఫరూక్

- మంత్రుల పనితీరు పై ర్యాంకింగ్ ఇచ్చిన ముఖ్యమంత్రి
- రాష్టంలో మొదటి స్థానంలో ఎన్.ఎం.డి ఫరూక్..
- తొమ్మిదవ స్థానంలో బిసి. జనార్ధన్‌రెడ్డి
- పదిహేనవ స్థానంలో టిజి.భరత్



మంత్రి ఎన్ఎండీ ఫరూక్,మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి,మంత్రి టీజీ భరత్

**నంద్యాల,మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు ర్యాంకింగ్ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన మిగతా 2లో

# ఉగాది నుండి రాష్టంలో పి-4 విధానం అమలుకు చర్యలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వచ్చే ఉగాది నుంచి పి-4 విధానం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. మిగతా 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

# కాంగ్రెస్‌పార్టీలో ఆధిపత్య పోరు

(మొదటి పేజి తరువాయి)

డిసిసి అధ్యక్షుడు పి మురళీకృష్ణ ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. వీరిద్దరి మధ్యలో నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్,నగర అధ్యక్షుడు జిలానీ భాషాలు ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కోసం ఒకరు జిల్లా అధ్యక్ష పదవి కోసం మరొకరు పావులు కదపడంతో కాంగ్రెస్ పార్టీ పరువు బజారున పడింది. చివరికి ప్రస్తుత అధ్యక్షుడిపై మాజీ అధ్యక్షుడు బాబురావు తను అనుచరులతో కలిసి టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ నాగరాజురావుకు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీలోనే పార్టీలోని వారకి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ కుమ్ములాట ఎన్నిరోజులు కొనసాగుతుందో రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకుంటుందో లేదో వేచిచూద్దాం. గురువారం ఉదయం మాజీ డిసిసి అధ్యక్షుడు బాబురావు,నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్‌లు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు మురళీకృష్ణ భూకబ్జాలకు పాల్పడడంతో పాటు కళా వెంకటరావు భవన్ పేరుతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓ సొసైటీని ఏర్పాటు చేసి ఆస్తులకు యజమానిగా సృష్టించుకునేందుకు కుట్రలు పన్నాడని ఆరోపించారు. కార్యాలయంలో గుమాస్తాలు,స్వీపర్లను సభ్యులుగా చేర్చడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రాష్ట్ర నాయకులకు తెలియకుండ కాంగ్రెస్ పార్టీ ఆదాయాన్ని తన సొంత ఆదాయంగా మార్చుకునేందుకు కుట్రలు పన్నడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. త్వరలో చేసిన తప్పుకు తాను పార్టీ నుంచి వెళ్లిపోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మురళీకృష్ణపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. దీనిపై స్పందించిన మురళీకృష్ణ సాయంత్రం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని కేవలం కెవైసి కోసం బ్యాంకులో తాను సంతకాలు చేయాల్సి వచ్చిందని నేను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. నన్ను ఎలాగైనా తొలగించాలనే కుట్రలు పన్నేందుకు కొందరు పని గట్టుకు తిరుగుతున్నారని ఈ విషయమై హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేను పార్టీలోకి వచ్చిన తర్వాతే పార్టీ పుంజుకుందని పార్టీ కోసం అవిరామంగా కృషి చేస్తున్నానని వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

# దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా.. కారు ట్రాక్టర్ ఢీ ..

(మొదటి పేజి తరువాయి)



ప్రయాణిస్తున్న లక్ష్మి జానకి వయస్సు (44), విరాణిక శ్రీ(,4) అక్కడికక్కడే మృతి చెంది, ఆరుగురికి గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ట్రైనింగ్ డిఎస్పి ఉషశ్రీ, కర్నూల్ రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్సై సునీల్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారిని చికిత్స నిమిత్తం వెంటనే ఓర్వకల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అత్యవసర చికిత్స అందించి వారిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించి ఘటనా స్థలంలో పరిసరాలను పరిశీలించారు. ఈ ఘటనపై పోలీస్ అధికారులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం రాయచూరుజిల్లా టౌన్ కు చెందిన 12మంది రెండు కుటుంబాలు రథసప్తమి సందర్భంగా ఈ నెల మూడవ తేదీ టవేరా కారులో తిరుపతి దర్శనం కోసం రాయచూరు నుంచి బయలుదేరి దర్శనం చేసుకుని గురువారం 11:30కు తిరుపతి నుంచి బయలుదేరి రాయచూరుకు తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ఓర్వకల్లు జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ కారును ఢీకొనడంతో కారు తిరిగి పడి డివైడర్‌లో పడిపోవడంతో కారులో ప్రయాణిస్తున్న ఉమ, సరోజ,ఈరమ్మ,కవిత, లక్ష్మి, రాఘవి, రితిన్ నందన్, నాగరాజు,జయరాం, నిహారిక, వీరిలో ఆరుగురికి గాయాలు కాగా జానకి లక్ష్మి,విరాణిక శ్రీ, ఇద్దరు మృతి చెందారని తెలిపారు. వారి ఫిర్యాదుకు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు.కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను విషయం తెలుసోకిని కర్నూలు ఆర్డీవో, ఓర్వకల్లు తాహసిల్దార్ పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని డాక్టర్స్ ని కోరారు.

# మంత్రుల పనితీరు ర్యాంకింగ్‌లో నెంబర్-1 ఫరూక్

(మొదటి పేజి తరువాయి)

వెలగపూడిలోని సచివాలయం 1వ బ్లాక్‌లో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో గత ఏడాది డిసెంబర్ వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో మంత్రుల పని తీరును సమావేశంలో చదివి వినిపించారు. గత ఏడాది జూన్ 12న మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి డిసెంబర్ చివరి నాటికి మంత్రుల పని తీరు ఆధారంగా ముఖ్యమంత్రి ర్యాంకులను ప్రకటించారు. రాష్ట్రంలోని 25 మంత్రుల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మొదటి స్థానంలో నిలిచారు. 9వ స్థానంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నిలిచారు. 15వ స్థానం



నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్

పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ దక్కించుకున్నారు. ఆయా శాఖలకు సంబంధించి సచివాలయాలకు వచ్చే దస్త్రాలను పూర్తి చేయడంలో మంత్రులు ఆయా స్థానాల్లో నిలిచారు. సమావేశంలో దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి మంత్రులకు సూచించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు 24వ స్థానంలో నిలిచారు.

# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

– ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలో పేదలకు రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వేల మంది అర్జీదారులతో ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ రామ సంజీవయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని అన్నారు. గతంలో అనేక మార్లు వ్యక్తిగత అర్జీలు ఇచ్చినా ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇంత వరకు ఆచరణ చేయలేదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 30లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేశారని అన్నారు. వందల ఎకరాలు దేవాలయ, వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమించుకున్నా ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి, నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసి పూర్తి చేయాలని అన్నారు. లేని పక్షంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.




# రహదారి భద్రత మనందరి బాధ్యత..!

(మొదటి పేజి తరువాయి)

జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిపౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. క్షేమంగా వెళుతున్నా అవతలి వ్యక్తులు ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి బైక్‌లు నడిపి ఇతరులను రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంక్అండ్‌డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామన్నారు. నేషనల్ హైవే అథారిటీ,ఆర్అండ్‌బి శాఖలతో అవసరమైన చోట్ల సైన్ బోర్డులు,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. జనవరి 16 నుండి ఫిబ్రవరి 15వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనల్ శాంతకుమారి,సదరన్ రీజియన్ హోంగార్డ్ కమాండెంట్ మహేష్‌కుమార్,మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబు,ఆర్డీ సందీప్‌కుమార్, అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు,అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా,కృష్ణమోహన్, డిఎస్పీలు,సిఐలు,ఆర్ఐలు,ఆర్‌టిఓ అధికారులు ఎస్ఐలు,ఆర్ ఎస్ఐలు,ట్రాఫిక్ పోలీసులు, సివిల్,ఎఆర్,ఎపిఎస్పీ ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది,ఆయా షోరూంల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాల మంజూరుపై అవగాహన కల్పించండి

(మొదటి పేజి తరువాయి)

టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల యూనిట్ల మంజూరుకు సంబంధించి జిల్లాలో బిసి కులాలకు 1673యూనిట్లు,ఆర్థికంగా వెనుకబడిన కులాలకు 170,కాపు,ఒంటరి,బలిజ,తెలగ కులాలకు 189యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వ్యవసాయం,పాడిపరిశ్రమలు, ట్రాన్స్ పోర్టు సర్వీసులు తదితర రంగాలకు సంబంధించి యూనిట్ల స్థాపనకు అవకాశం ఉందని అర్హులైన లబ్దిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మండలాల వారిగా లక్ష్యాలను కేటాయించడం జరిగిందన్నారు. అయితే ఆస్పరి,గోనెగండ్ల,హొళగుంద, కోసిగి, కౌతాళం,కృష్ణగిరి, మంత్రాలయం, నందవరం,పెద్దకడుబూరు,తుగ్గలి మండలాల నుంచి దరఖాస్తులు తక్కువగా వచ్చాయని ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు పరిశీలన జరిపి అర్హత కలిగిన దరఖాస్తులను రుణాల మంజూరు కోసం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌లకు పంపాలని సూచించారు. ఫిబవరి 12 నుంచి 14వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన 15నుండి 16వరకు తిరస్కరణ,17నుండి 20వ తేదీ వరకు ఓబిఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా డేటాను సమర్పించాలని ఆదేశించారు. షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో కెఎంసి కమీషనర్ రవీంద్రబాబు,బిసి కార్పొరేషన్ ఈడి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వైత సిద్ధాంతి శ్రీ మద్వాచార్యులు

(మొదటి పేజి తరువాయి)



భక్తులను ఆశీర్వదిస్తున్న పీఠాదిపతులు

మద్వనవమి వేడుకలు ఘనంగా చేపట్టారు. ఈ వేడుకల్లో బాగంగా స్వాముల వారి బృందావనానికి పీఠాదిపతులు స్వామీజి విశిష్ట పూజలు చేపట్టారు. ముందుగా శ్రీ మూలారామునికి పాదుకాభిషేకం చేపట్టారు. అనంతరం శ్రీ మఠం ప్రాంగణంలో శ్రీ మద్వాచారుల చిత్ర పటాన్ని భక్తులకు దర్శనం అందిచేందకు స్వర్ణ రథం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు మద్వాచారుల గురించి వివరించారు. అనంతరం స్వాముల వారి బృందావన ప్రతిమతో పాటు మద్వాచారుల చిత్రపటం స్వర్ణ రథంపై శ్రీ మఠంలో భక్తులకు దర్శనబాగ్యం కలిగించారు. కర్ణాటకలోని ఉడిపి నుండి వచ్చిన భక్తులు స్వర్ణ రథం ముందు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు చూడమచ్చటను కలిగించాయి.. అనంతరం భక్తులకు శ్రీ మఠం పీఠాధిపతులు మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ స్దర్భంగా శ్రీ మఠంలో స్వర్ణపల్లకీ సేవను చేపట్టారు. శ్రీ మఠం మేనే జర్ వెంకటేష్‌జోషి, మాదవశెట్టి ఐపి నర సింహస్వామి , వ్యాసరాజాచార్, అనంతస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది నుంచి రాష్ట్రంలో పి-4 విధానం అమలుకు చర్యలు

(మొదటి పేజి తరువాయి)

గురువారం అమరావతి నుంచి పి-4 విధానంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర రాజకుమారి, డీఆర్వో రామునాయక్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి-4 విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న పదిశాతం మంది పేదరికంలో అట్టడుగు స్థాయిలో ఉన్న 20శాతం మందికి చేయూతనివ్వడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నదే పి-4 విధానం ఆశయమని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విధి విధానాల రూపకల్పనకు ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించడంతో పాటు దీనికోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను కూడా రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లాస్థాయి అధికారిని నోడలు అధికారిగా నియమించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 500 కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుకు వెంటనే స్థలాలు గుర్తించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సున్నా పేదరికం పి-4 విధానం, నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్రణాళికల తయారీ కోసం నోడల్ అధికారులను నియమించాలని సీపీఓను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియ అధిక స్థాయిలో పెండింగ్ ఉందని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు సర్వేని వేగవంతం చేయాలన్నారు. ప్రగతి కనబరచని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈకి సంబంధించి 650మంది ఇంకా లాగిన్ కాలేదని సంబంధిత సిబ్బందికి కూడా షోకాజ్ నోటీసులను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో సీపీఓ వేణుగోపాల్, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, శివారెడ్డి, డీపీఓ జమీవుల్లా తదిత రులు పాల్గొన్నారు.

# హోటళ్లపై విజిలెన్స్ దాడులు



కల్తీ పాలను చూపుతున్న విజిలెన్స్ అధికారులు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్ట్ సమీపంలో గల ఏబి చాయ్ కేంద్రంపై గురువారం ఫుడ్ కల్తీ నియంత్రణ,విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. కల్తీగా ఉత్పత్తి అయిన పాలు,నెయ్యి విక్రయిస్తున్నారన్న సమాచారంతో విజిలెన్స్,ఆహార నియంత్రణ శాఖ అధికారులు కలిసి కట్టుగా ఈ దాడులు నిర్వహించారు. దాడుల్లో ఎటువంటి లేబుళ్లు లేకుండ ప్లాస్టిక్ కవర్‌లో ప్యాకింగ్ చేసిన పాల ప్యాకెట్లు,నెయ్యి ప్యాకెట్లను సీజ్ చేశారు. నెయ్యి ప్యాకెట్లపై లేబుల్ ఉన్నప్పటికీ వాటిని విడిచేసి రూ.700లు ఉన్న వాటిని రూ.1000లకు విక్రయిస్తున్నట్లు అధికారుల దాడుల్లో వెలుగు చూసింది. ఇలా చేయడం ఆహార కల్తీ నియంత్రణ చట్టం మేరకు విరుద్ధం. దీంతో



కల్తీ పాలప్యాకెట్లు

సంబంధిత దుకాణదారుని లైసెన్సులను అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న పాలు,నెయ్యి ప్యాకెట్లను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి ల్యాబ్ రిపోర్టులు వచ్చిన అనంతరం వాటిలో కల్తీ జరిగిందా లేదా అన్న వాటిని నిర్ధారించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో ఆహార కల్తీ నిరోధక శాఖ ఉన్నత స్థాయి అధికారి కూర్మా నాయక్,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం



కర్ణాటక మద్యంతో ఎక్సైజ్ పోలీసులు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిభిషన్ డిప్యూటీ కమీషనర్,జిల్లా ప్రొహిభిషన్,ఎక్సైజ్ అధికారులు ఆదేశాల మేరకు ఆస్పరి మండలం ముత్తుకూరు గ్రామ బస్టేజ్ బంగారమ్మ ద్వారం వద్ద కర్ణాటక కు చెందిన కె.ఏ.37.ఎన్. 6819 నంబర్ గల హుందాయ్ కారులో కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిఐ లలితా దేవి,ఎస్సై నవీన్ కుమార్ లు తమ సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించగా ముత్తుకూరు బస్ స్టేజ్ వద్ద ఉన్న కర్ణాటక కారును తనిఖీ చేయగా కారులో 10 బాక్సుల మద్యం లభించడంతో మద్యం తరలిస్తున్న రవిని అరెస్టుచేసి రిమాండ్ కు తరలించడమే గాక కారు ను సీజ్ చేసినట్లు సిఐ లలితాదేవి తెలిపారు. అయితే ముద్దాయి గత కొన్నేళ్లుగా ఎక్సైజ్ పోలీసుల కళ్లుగప్పి ఆస్పరి మండలంలో వివిధ గ్రామాలకు కారులో మద్యం తరలించేవాడని కొన్ని సార్లు అధికారులకు చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడని చాలా రోజుల తర్వాత ఎక్సైజ్ ,ఇంటెలిజెన్స్ అధికారులు పకడ్బందిగా సమాచారం సేకరించి పట్టుకున్నట్లు తెలిపారు.దాడులలో ఎక్సైజ్ పోలీసులు మాలవ్య, విజయ్,సోమేశ్ లు పాల్గొన్నారు.

# మండలంలో వరి గడ్డివాములు దగ్ధం



పరిశీలిస్తున్న ఇన్‌చార్జీ తహశీల్దార్ నిజాముద్దీన్

**హొళగుంద,మేజర్ న్యూస్ః** హొళగుంద, ముద్దటమాగి గ్రామాల్లో ఆకస్మాత్తుగా గురవారం 5 వరి గడ్డివామిలు దగ్ధమై య్యాయి.హొళగుంద శీనప్ప బావి వద్ద నిల్వ వేసిన కె.రజాక్‌సాబ్‌కు చెందిన రెండు.ఎం.అబ్దుల్ సాబ్‌కు చెందిన ఒకటి వరి గడ్డి వామిలకు నిప్పు అంటుకుని మంటలు చెల రేగడంతో చుట్టు పక్కన నివాసిస్తున్న నివాసికులు మేల్కోని నిటిని పోసి మంటలను ఆర్పించారు.అగ్నిమాపక దళం సిబ్బంది వచ్చి పూర్తిగా మంటలను ఆర్పించారు.ఆదేవిధంగా ముద్దటమాగిలో రెండు గడ్డివామిలు కాలి బుడిద అయ్యాయి.పశువులకు పశుగ్రాసం లేకకుండా పోయిందని రైతులు వాపోయారు.వెంటనే నష్ట పరిహారం కల్పించాలని హొళగుందలో సందర్శించిన ఇన్‌చార్జీ తహశీల్దార్ నిజాముద్దీన్‌ను రైతులు విన్నమించారు.ప్రభుత్వానికి నివేదిస్తానని ఆయన చెప్పారు.

# పాత ఋణాలు చెల్లిస్తే కొత్తవి మంజూరు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్‌లో వ్యవసాయం కింద క్రాఫ్ లోన్ తీసుకున్న రైతులు పాత రుణాలు చెల్లించిన వారికి మళ్లీ అర్హత ఉన్న రైతులందరికీ కొత్త రుణాలు మంజూరు చేస్తున్నామని బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్ తెలిపారు. గురువారం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక ఎస్‌బీఐ కొత్తపల్లి బ్యాంక్‌లో దాదాపు 203 మంది ఖాతాదారులు రూ.1.36 కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 31 వరకు రుణం చెల్లించని మొండి బకాయిదారులందరూ ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రుణా సమాధాన్ పథకం కింద 15 శాతం నుంచి 75 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద మొండి బకాయిలు ఉన్నవారు రుణాలు చెల్లించుకోవాలని అన్నారు. బ్యాంక్‌లో రుణం పొంది మరణించిన ఖాతాదారుడు వారి బ్యాంక్‌ల్లో 50 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్‌లో ప్రతి రోజూ బంగారు తాకట్టుపైన రుణాలను మంజూరు చేస్తున్నామని అన్నారు. రైతులకు పాత రుణాలు



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్

చెల్లించిన ఖాతాదారులందరికీ మళ్లీ వారి అవసరం మేరకు అర్హత ఉన్న రైతులందరికీ క్రాప్ లోన్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, క్యాష్ ఇన్‌చార్జీ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద మహిళ రేకుల షెడ్డు తొలగింపు



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని పెద్దకొప్పెర్ల గ్రామానికి చెందిన ముల్లా కమరూన్‌బీకి చెందిన రేకుల షెడ్డును అధికారులు తొలగించడంతో మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. గత 30 ఏళ్ళ నుంచి ఇళ్ళులేక అప్పు చేసి వేసుకున్న రేకుల షెడ్డును అధికారులు ఉన్నఫలంగా తొలగించడంతో మహిళ తీవ్ర ఆవేదనకు గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే బంధువులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గత కొన్నేళ్ళ నుంచి షెడ్డు వేసుకొని కోళ్లు, మేకలు, పశువులను మేపుకుంటూ జీవనం సాగించే మహిళ షెడ్డును రాజకీయ కక్ష్యలతోనే తొలగించినట్లు ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు.

**ఆక్రమణలు తొలగింపు :** మండలంలోని పెద్దకొప్పెర్ల గ్రామంలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని ఈవోపీఆర్‌డీ ప్రకాశ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాత సామూహిక మరుగు దొడ్ల స్థానంలో అక్రమంగా గుడిసెలు వేసుకున్నారన్న సమాచారం మేరకు షెడ్లను తొలగించినట్లు ఈవోపీఆర్‌డీ ప్రకాశ్ నాయుడు తెలిపారు.

# ఈనెల నవోదయ ప్రవేశ పరీక్షలు

- తొమ్మిదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశంకు



నవోదయ పరీక్షలపై సమీక్షలు ప్రిన్సిపల్

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిది :** జవహర్ నవోద య విద్యాల యంలో ఈ నెల 8వ తేదిన తొమ్మిదవ తరగతితో పాటు ఇంటర్మీడి యట్‌లలో ఖాలీగా ఉన్న సీట్లు కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ ఈ. పద్మావతి తెలిపారు. గురువారం విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నవోదయ పాఠశాలలో 9వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశం కోరుతూ దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు శనివారం ప్రవేశ పరీక్షలు జరుగుతున్న నేపద్యంలో 9 వ తరగతి వారికి ఉదయం 11.15 గంటల లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. వీరికి ఎమ్మిగనూరులో పరీక్ష కేంద్రాలుగా మాచాని సోమప్ప జిల్లా పరిషత్ పాఠశాల ( బాలికలు హెడ్ పోష్టాఫీస్ దగ్గర ) జవహర్ నవోదయ విద్యాలయం బనవాసిలో పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. 1.45 గంటల వరకు పరీక్షలు రాయడానికి సమయం ఉంటుందన్నారు. అదేవిదంగా నవోదయలో ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలు ఉదయం 11 గంటలకే ఆరంభం అవుతాయ న్నారు. 1.30 గంటలకు ముగుస్తాయని తెలిపారు. అయితే వీరికి పరీక్ష కేంద్రాలుగా ప్రభుత్వ బాలుర పాఠశాల , ఏపి రెసిడెంష్షియల్ పాఠశాల బనవాసి , జిల్లా పరిషత్ పాఠశాల వీవర్స్‌కాలనీ,శ్రీ నీలకంఠేశ్వర ఉన్నత పాఠశాలల్లో (ఎస్ఎన్ఎస్ ) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అడ్మిన్ కార్డు నవోదయ లాగిన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలన్నారు. ఏదైన ఫోటోలు సరిగ్గా లేని అభ్యర్థులు ఏదైన ఐడి కార్డు (ఆథార్) తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుందన్నారు.

# బిసిలందరు ఏకతాటిపైకీ వచ్చి తమ హక్కులను సాధించుకోవాలి

**:-ఎంపి బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు రూరల్,మేజర్ న్యూస్ :** బిసిలందరూ ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టడంతో కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరుతూ ఢిల్లీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబిసి జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపి నాగరాజు మాట్లాడుతూ దేశంలో బిసి జనాభా గణనీయంగా పెరుగుతుందని,జనాభా అనుగుణంగా బిసిలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. బిసిల హక్కుల కోసం ఆర్.కృష్ణయ్య అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఆయన పోరాట ఫలితంగానే నేడు ఎంతోమంది బిసిలు ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన ఎంపిలు,ప్రజాప్రతినిధులు,బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కల్లూరు,మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టిడిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఏపిలో బిసి,ఈబిసి,కమ్మ,రెడ్డి,ఆర్యవైశ్య,క్షత్రియ,బ్రాహ్మణ కార్పొరేషన్లకు సంబంధించిన లబ్దిదారులకు బిసి కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల ద్వారా సబ్సీడీ మంజూరు చేయుటకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



సత్రం రామకృష్ణుడు

# నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ - 17 మోటార్ సైకిళ్ళు సీజ్





**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల ఎస్‌డీపీవో మందా జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల పట్టణంలో 1వ పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి ఆద్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేని వాహనాలు ఉపయోగిస్తే ఏదైనా నేరం చేస్తారనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని అన్నారు. నంబర్ ప్లేట్‌లేని 17 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు నంబరు ప్లేట్లు లేని వావాహలను, ఆటోలు, మోటార్ సైకిళ్ళు నడపరాదని ఆయన అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి నడిపిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.

# భక్తుల కోర్కేలను తీర్చే మహాదేవుడు..

# శ్రీ సిద్ధేశ్వరస్వామి





- నేడు సిద్దేశ్వర,సిద్దమ్మల కల్యాణోత్సవం..సాయంత్రం మహా రథోత్సవం
- ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..హాజర్ కానున్న ఆశేష భక్తజనం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** భక్తులకు వరాలు ఇచ్చే ఇలవేల్పు..ఆరాధ్య దైవం.. కొర్కేలను తీర్చేమహా దేవుడు..మహిమా నిత్వుడు గ్రామంలో కొండ గుహంలో వెలసిన శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయం వర్ధిల్లుతుంది.స్వామి వారి జాతర మహోత్సవం ప్రతి ఏటా మాఘమాసంలో అమృత అమావాస్యం అయిన 10 రోజులకు దశమి రోజున శ్రీ సిద్దేశ్వర స్వామి,సిద్ద మ్మల కల్యాణోత్సవం,సాయంత్రం ఆశేష భక్తజనుల మధ్య మహా రథోత్సవం జరగడం అనావాయితి.ఈ ఉత్సవాల నిర్వహకులు వంశ పార్యం పరంగా రాజా మల్లనగౌడ అను వంశీకులైన పంపనగౌడ,శివనగౌడ,ి సదార్ధగౌడ ఆధ్వర్యంలో జరు గుతున్నాయి.ఈ నెల 2వ తేది ఆదివారం స్వామి కంకణధారణతో అంకురార్పణ చేశారు.బుధవారం నందోత్సవం, గురవారం గజోత్సవం నిర్వహించారు. నేడు శుక్రవారం సిద్దేశ్వరస్వామి,సిద్దలమ్మల కల్యాణో త్సవం, సాయంత్రం తేరు విధిలో ఆశేష భక్తజనుల మధ్య మహా



రథోత్సవ కార్యక్రమం రమణీయంగా అత్యంత వైభవంగా జరుతుంది. శనివారం దేవాలయ ప్రాంగణంలో రంగుల రకరకాల ఆకృతితో లంకాదహన కార్యక్రమం,ఆది వారం వసంతోత్సవాలతో ఉత్సవాలు ముగిస్తాయి. ఉత్సవాలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తీ చేశారు. రథం,తేరు వీధిలో రథోత్సవాన్ని నిర్వహించడానికి గ్రావే ల్‌ను వేయించారు.గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు,దుమ్ము దూళి ఏర్పడకుండా ట్యాంకర్లతో నీటిని వేయించారు. విధులలో బ్లీచింగ్ పౌడర్‌ను జల్లించారు.ఉత్సవాల సందర్భంగా కన్నడ నాటక ప్రదర్శన,సాంస్కృతికి కార్యక్రమాలు,క్రిడా,కబడ్డీ పోటీలు,బండ లాగుడు, కోలాటాలు కార్యక్రమాలు జరగుతాయి.ఉత్సాలను తిలకించడానికి మండలంలోని చుట్టు పక్కన గ్రామాల ప్రజలే కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హజరవుతారు.ఉత్సవాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ బాలనరసింహులు గట్టి పోలీసు బంధోబస్తును ఏర్పాటు చేస్తారు.



**స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 160 మందికి పైగా విద్యార్థులు విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. అయితే పాఠశాలలో సరైన సదుపాయాలు ,మౌళిక వసతులు లేనందున విద్యార్థులు ఇబ్బందులకు గురవు తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు, వాపోతున్నారు. పాఠశాల గదులలో నాపరాతి బండలు పూర్తిగా కుంగిపోవుడంతో విద్యార్థులు కూలిన బండలపైనే కూర్చుని విద్యను అభ్యసిస్తున్నారు. మధ్యాహ్న భోజనం వేళల్లో విద్యార్థులు పగిలిన రాతి పలకలపై కూర్చోని భోజనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

## సమస్యలకు నిలయంగా

# గంగులపాడు పాఠశాల

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పాఠశాలలో పర్యవేక్షణ లోపం వల్ల మరికొన్ని గదుల్లో పాఠశాలకు సంబంధించిన విరిగిన టేబుల్ కుర్చీలతో నిండిపోయి గదులనిండా దుమ్ము ధూళితో నిండి పోయిందని విద్యార్థులు. వారి తల్లిదండ్రులు అంటున్నారు. ఉన్న కొన్ని గదులలో పిల్లలను ఒకరిపై ఒకరు కూర్చొబెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.అలాగే పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని,ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ,విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నట్లు తెల్పతున్నారు.మరి కొందరు పాఠశాల దుస్థితిని చేసి తమ పిల్లలను పాఠశాలకు పంపడానికి కూడా భయపడుతున్నట్లు తెల్పుతున్నారు.పాఠశాల పరిస్థితి ఇలా ఉంటే విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు పాఠశాలకు సంబంధించిన నిధులతో కనీసం భవనంకు రంగులు కూడా వేయించిక పోవడం,కనీసం పాఠశాల ఇంత దుస్థితిలో అటు వైపు కన్నెత్తి చూడకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులు పడుతున్న అవస్తలను పరిశీలించిన గ్రామానికి చెందిన బాబురావు రూ.25వేల రూపాయలతో విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల తాగునీటి సమస్యను తీర్చి తాగునీటి సమస్య పరిష్కారానికి దారి చూపిన బాబురావును పలువురు అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను,విద్యార్థులు పడుతున్న అవస్తలను గుర్తించి పాఠశాల భవనం మరమ్మతుల పై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

## యూనివర్సిటీ ఖ్యాతిని పెంచండి

### – క్లస్టర్ యూనివర్సిటీ ఉప కులపతి



విద్యార్థిని అభినందిస్తున్న ఉప కులపతి

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థులు వివిధ రంగాల్లో పాల్గొని ప్రతిభ చాటి మరింత ఖ్యాతిని పెంచాలని యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. గురువారం యూనివర్సిటీ ప్రాంగణంలో ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో యూనివర్సిటీకి చెందిన ఎన్‌సిసి విద్యార్థి విష్ణువర్ధన్‌ను రిజిస్ట్రర్ వెంకటేశ్వర్లుతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులు చదువుతో సమానంగా ప్రతిభ చాటుతూ అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఎన్‌సిసి,యూనిఫాం సర్వీసెస్‌కు సంబంధించిన ఉద్యోగాలలో యూనివర్సిటీ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇందిరా శాంతి,సైన్స్ విభాగపు డీన్ సత్యనారాయణ,కామర్స్ విభాగం డీన్ నాగన్న,సిఈ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమాండెంట్‌ను కలిసిన నగరపాలక కమీషనర్



కమాండెంట్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న కమీషనర్

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ కర్నూలు రెండవ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యత చేపట్టిన ఎం. దీపిక పాటిల్‌ను నగరపాలక కమీషనర్ ఎస్. రవీంద్రబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం పటాలం పరిపాలన విభాగ కార్యాలయంలో కమాండెంట్‌ను కమీషనర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విజిలెన్స్ అధికారుల దాడులు..

### – 70 సంచుల బియ్యం పట్టివేత – ఒకరిపై కేసు నమోదు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** నగరంలోని బుధవారపేటలో నివాసం ఉం టున్న ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యం కొంటున్నాడన్న సమా చారంతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. బుధవారం రాత్రి విజిలెన్స్ అధికారులు రేషన్ బియ్యాన్ని కొని అక్రమ రవాణా చేస్తున్నాడన్న సమాచారంతో బుధవారపేటలోని ఖాళీ స్థలంలో కొని నిల్వ ఉంచిన 70సంచుల(33క్వింటాళ్లు) బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు దాడులు చేసి వాటిని సీజ్ చేసి సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించారు. అనంతరం వ్యాపారం చేస్తున్న ఇర్ఫాన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయాలని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు ఇర్ఫాన్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

## మినుము పంటలను పరిశీలించిన బీమా సంస్థ అధికారులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మినుము పంట స్థితిగతులు, దిగుబడులను జిల్లా బీమా సంస్థ డిఇఎస్ఓ రమణయ్య పరిశీంచారు. గురువారం పట్టణ పరిధిలోని మినుము పంటను బీమా సంస్థ కోర్డినేటర్ బి.మునావర్‌తో కలిసి డిఇఎస్ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినుపంటను సాగు చేసిన రైతులు పంట బీమా చేసుకున్న రైతులకు పంట దిగుబడులను బట్టీ బీమా చెల్లించడం జరగుతుందన్నారు. పంట బీమా చేసుకున్న మినుము రైతులు అధైర్యపడాల్సిన పనిలేదని, ప్రభుత్వ నుంచి బీమా సొమ్మును అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

▶ ప్రారంభమైన కర్నూలు బాలోత్సవం ▶ పాల్గొన్న 2 వేల మంది విద్యార్థులు ▶ కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా





మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌భాషా

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** విద్యార్థులు వచ్చిన అవకాశాల ద్వారా నైపుణ్యాలను అందిపుచ్చుకుని తమకు నచ్చిన రంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా వ్యాఖ్యానించారు. గురువారం ఇండస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలోత్సవ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్,గౌరవ అధ్యక్షులు,విద్యావేత్త పుల్లయ్య,బాలోత్సవ సమితి అధ్యక్షుడు బడేసాహెబ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అంతేకాకుండ గురువులు విద్యార్థులకు నేటి విద్యావ్యవస్థకు అనుగుణంగా పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం డిఈఓ శ్యాముల్‌పాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు బాలోత్సవ సమితి ఆద్వర్యంలో నాలుగేళ్లుగా బాలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో విద్యార్థులు రాణించాలని కోరారు. విద్యావేత్త పుల్లయ్య మాట్లాడుతూ మొదటిరోజు 22రకాల సాంస్కృతిక ,అకాడమిక్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను,ప్రైవేటు విద్యాసంస్థల గౌరవ అధ్యక్షులు పిబివి సుబ్బయ్య,మాంటేశ్వరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్,విద్యావేత్త వాసుదేవయ్య, తహశీల్దార్,ఎంఈఓలు పాల్గొన్నారు.

## ఆసుప్రతి,స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి



**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆద్య మల్టీ స్పెషాలిటీ మరియు కెకె పాలి క్లినిక్ నందలి స్కానింగ్ కేంద్రాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. శాంతికళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రం నందలి రికార్డ్స్ పరిశీలించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల వారు రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని మరియు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదన్నారు. లేనియడల పిసి అండ్ పిఎన్‌డిటి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎంఓ శ్రీనివాసులు శెట్టి,మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసి లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలి



**కల్లూరు,మేజర్ న్యూస్ :** 29వ వార్డు సవారి తోట కాలనీలో లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు అదనపు ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు సుధాకరప్ప,నగర కమిటీ సభ్యులు ఏసు,శరీన్ నగర్ సిపిఎం నాయకులు మౌలాలి,హుస్సేన్‌లు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ కవితని కలిసి వినతిప్రతం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29వ వార్డు కాలనీవాసులు ఎదుర్కొంటున్న లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించి పూర్తిస్థాయిలో కరెంటు వచ్చే విధంగా చేయాలని ఏఈని కోరారు.

## వైసీపీ నుంచి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం టౌన్‌లోని వైసీపీ కార్యకర్తలు, నాయకులు 50కుటుంబాలు టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి సోదరులు రామకృష్ణారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీ ఇంచార్జ్ చేస్తున్న అభివృద్ధి పనులు, ఆయనకు ప్రజలమీద, కార్యకర్తల మీద చూపిస్తున్న అభిమానానికి మెచ్చి పార్టీలోకి చేరామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆశోక్‌రెడ్డి, వరదరాజు, రఘు, డిసి తిమ్మప్ప, శివ, దేవిడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫార్మార్ ఐడి కోసం నమోదు చేసుకోవాలి : ఏఓ



**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్:** రైతులు ఫార్మార్ ఐడి కోసం రైతు భరోసాలకెళ్ళి నమోదు చేసుకోవాలని ఏఓ జీరా గణేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీ ఫార్మార్ ఐడి కార్డు వలన ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. ఫార్మార్ రిజిష్టర్ నమోదులో చేసుకున్న రైతులకు కేంద్రప్రభుత్వం ఆధార్ తరహాలో 11 అంకెలతో కూడిన ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తుందన్నారు. ఇది దేశంలో రైతుగుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలతో ఇది ఉపయోగపడుతుందన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు నమోదుకావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, రైతు పొలం పాస్‌పుస్తకం, ఆధార్ లింక్‌తో ఉన్న మొబైల్ నెం. స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణానికి విరాళం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఆలయానికి గురువారం కోట్లవారి పల్లె ఫౌడర్ ఫ్యాక్టరీ అసోసియేషన్ ఓనర్స్ ఆధ్వర్యంలో రూ. 1,15,116లు అందజేసి నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా రూ. 1,15,116లను సాయిబాబా కమిటీ సభ్యులకు దాతలు చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా సుబ్బారెడ్డి, మిట్టా రవి, చెన్నయ్య, రఘు, ధర్మవరం రఘు, అనుముల సుబ్బారెడ్డి, అన్వర్‌లు అందించడం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, కందుకూరు పార్థసారధి, కొండా సురేష్, అడ్వకేట్ ఆలా మల్లికార్జునరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దాతలు ఫ్యాక్టరీ అసోసియేషన్ ఓనర్స్

## ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలంటూ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలం చట్నేపల్లి గ్రామంలో దళితులపైన దాడి చేసినందుకు గాను పోలీస్‌స్టేషన్‌లో మూడు రోజుల క్రితం కేసు నమోదు చేయకపోవడంతో బాధితులు, గ్రామస్థులు జైభీమ్ ఎమ్మార్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంత్రాలయం పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జైభీమ్ ఎమ్మార్పిఎస్ నాయకులు జానయ్య, జిల్లా నాయకులు హనుమన్న, రత్నం, తదితరులు మాట్లాడుతూ, చట్నేపల్లిలో దళితులపై దాడులు చేసిన బీసీ కులాలపై ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా సిఐ,ఎస్.ఐలు బాధితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ, కేసు నమోదు చేయడం లేదన్నారు. పోలీస్‌స్టేషన్ గంట సేపు ధర్నాకు కూర్చోన్న ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. కేసు నమోదు చేయకపోతే పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలియజేస్తామన్నారు. ఎస్.ఐకు ఫిర్యాదు చేసినా మీరు ఫిర్యాదు ఇవ్వలేదని మీరు ఏంచేసుకుంటారో చేసుకోండని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చట్నేపల్లి దళితులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వాడకంతో సంపూర్ణ ఆరోగ్యం

- ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన
- ప్రకృతి వ్యవసాయ విభాగం ఎస్సార్పి ఇ. నరేంద్రగౌడు




ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సార్పి నరేంద్ర గౌడు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరు మొగ్గు చూపాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను వాడడం ద్వారా సరైన పోషణ అంది సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ఎస్సార్పి ఇ. నరేంద్ర గౌడు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విభాగపు ఎస్సార్పి నరేంద్ర గౌడు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సార్పి నరేంద్ర గౌడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, పెరటి తోటల పెంపకంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కాయగూరలు, ఆకుకూరలు, దుంపజాతి కూరగాయాలను పెంచుకోవాలని, అవగాహన కల్పించామన్నారు. రసాయానా లు వాడి పండించిన ఉత్పత్తులు వాడడం వల్ల కలిగే నష్టాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులు వాడడం వల్ల కలిగే లాభాల గురించి విద్యార్థులకు వివరించామన్నారు. ఆవుమూత్రం, ఆవుపేడ ద్వారా ఘన , ద్రవ జీవామృతాలను ఏవిధంగా తయారు చేయాలో చేసి చూపించడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరు మొగ్గు చూపేలా విద్యార్థులు అవగాన కల్పించాలని, ఇందుకు ప్రకృతి వ్యవసాయ విభాగం పూర్తి సహకారం అందిస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయ విభాగపు ఎన్ఎఫ్ఎ నాగరాజు, హెచ్ఎన్ ఎన్ఎఫ్ఎఫ్ అన్వర్, సబల్ ప్రాజెక్టు సిసి శివనాయక్, ఆర్ఎస్కె విఎఎ అశోక్, ఎంటి మహబూబ్ బాష, మోడల్ మేకర్ సయ్యద్ బాష, ఎల్1 సరస్వతి, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం | 07 ఫిబ్రవరి 2025

## ప్రభుత్వ సర్వేలను త్వరగతిన పూర్తి చేయాలి-ఎంపీడీఓ రాణెమ్మ



మాట్లాడుతున్న ఎంపీడీఓ. రాణెమ్మ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో ప్రభుత్వ సర్వేలను త్వరగతిన పూర్తి చేయాలనీ ఎంపీడీఓ తెలిపారు. అందులో భాగంగా బుధవారం పోలకల్ సచివాలయాలను తనిఖీచేశారు. ప్రభత్వం ప్రజలను అందిస్తున్న ప్రభత్వ సేవలకు సంబంధించి ప్రభుత్వ సర్వేలను త్వరగతిన పూర్తి చేయాలనీ సచివాలయ సిబ్బందికి సూచించారు. మండలంలో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని విధులకు పట్ల నిర్లక్షము విడిచి ప్రజలకు అందుబాటులో వుండాలని సూచించారు. తనిఖీలో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ. రాణెమ్మ, పిఎస్. సునీల్ రాణి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలన భేష్

### మధ్యతరగతి ప్రజలకు బాసటగా బడ్జెట్



మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి మోడీ పాలన బేస్‌గా ఉందని, మధ్యతరగతి ప్రజలకు బాసటగా బడ్జెట్లో నిర్ణయాలు తీసుకోవడం శుభ పరిణామం అని మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర బిజెపి నాయకులు గంగుల ప్రతాపరెడ్డిఅన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మధ్యతరగతి ప్రజలకు అనువుగా 12 లక్షల వరకు ఆదాయ పన్ను ఉండదని చెప్పడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ నిర్ణయం వారికి ఊపిరి పోసిందన్నారు. ప్రపంచం అంతా భారతదేశం వైపు చూసేలా చేయడం లో ప్రధానమంత్రి మోడి కృషి అమోఘం అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతిదానికి ఒక మాస్టర్ ప్లాన్ ఉండాలని ఆనాడు తాము ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మాస్టర్ ప్లాన్ తో ముందుకెళ్లి అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. నాయకుడు ప్రజలతో మాట్లాడటం వల్లనే అన్ని విషయాలు తెలుస్తాయని ఆయన అన్నారు.

# 2200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**కష్ణగిరి,మేజర్‌న్యూస్ :**మండల పరిధిలోని చిట్యాల గ్రామ పరిసరాలలోని నాటుసారా తయారి స్థావరాన్ని గుర్తించిన కోడుమూరు ప్రొహిబిషన్,ఎక్సైజ్ పోలీసులు వాటిని ధ్వంసం చేశారు.సారా తయారికి సిద్ధంగా ఉన్న 2200 లీటర్ల బెల్లం ఊటను పోలీసులు నెలపాలు చేసి డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో ఎస్సై చంద్రమోహన్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పూరీ గుడిసె దగ్ధం

### రూ.4.60 లక్షలు నష్టం



ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన గుడిసె

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని ఈర్నపాడు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు పూరీ గుడిసె దగ్ధం అయిన ఘటన చోటుచేసుకుంది. బాధితులు గడ్డం సుశీలమ్మ చెప్పిన వివరాలు మేరకు బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి మీదుటూరు కి వెళ్ళాలని అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా కారణంగా గుడిసె లో ఉన్న వంట సామాగ్రి తో పాటు కట్టు వస్త్రాలు అన్ని అగ్నికి ఆహుతి అయ్యాయన్నారు.దాదాపు రూ.4.60 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు వారు తెలిపారు. సమాచారం తెలుసుకున్న మండల తహశీల్దార్ పద్మావతి వి ఆర్ ఓ ద్వారా ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం 25 కేజీ ల బియ్యాన్ని తహసిల్దార్ ఆదేశాలతో వి ఆర్ ఓ అబ్దుల్ కలామ్ అందజేశారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి వారి దీక్ష



**బనగానపల్లెమేజర్,న్యూస్:** శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దీక్ష మానవుని సన్మార్గంలో నడుపుతుందని వీరప్పయ్యస్వామి నేలమఠం అర్చకులు శ్రీనివాసస్వామి తెలిపారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారి మండల కాలం దీక్ష (40) ఉత్తమమైనదని ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పాఢ్యమి అనగా ఉగాది పర్వదినం నుండి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన వైశాఖ శుద్ధ దశమి వరకు కొనసాగించాలని అర్ధమండల దీక్ష చైత్ర బహుళ పంచ`మి నుండి వైశాఖశుద్ధ దశమి వరకు కొనసాగించాలని శ్రీ స్వామి వారి దీక్షను కందిమల్ల య్యపల్లెలోని బ్రహ్మంగారి మఠం నందు లేక బనగానపల్లెలోని శ్రీవీరప్పయ్యస్వామి మఠనంలో ను దీక్షను తీసుకొనుట ఉత్తమమైనదని తెలిపారు. దీక్ష స్వీకరించువారు కాశాయరంగు వస్త్రాలు ధరించాలని రుద్రాక్షమాల కానీ చందనమాల కానీ తులశీమాల కానీ 108 ఉండునట్లు మాలలు ధరించవచ్చునని తెలిపారు. వీరముడి ఏ ఆలయంలో మాల వేసుకుంటారో అక్కడి నుండి ఇరుముడిని గురుస్వామితో కానీ ఆలయ అర్చకునితో గానీ కట్టించుకోవలెనని అనంతరం దీక్షను విరమించాలని తెలిపారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటు బాధితులకు గోల్డెన్ హావర్ చికిత్స



మాట్లాడుతున్న డాక్టర్ తిరుపతి

**మిడుతూరుమేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మెడికల్ ఆఫీసర్ కొప్పుల తిరుపతి ఆధ్వర్యంలో గుండె వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగుండె సంబంధిత వ్యాధులు కారణంగా పెరుగుతున్నమరణాలు రేటు తగ్గించేందుకు సామాజిక కేంద్రాలలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డాక్టర్ కొప్పుల తిరుపతి అన్నారు వీటిని సామాజిక కేంద్రాలలో ఏస్ సి డి కారణంగా సమవించే గుండెపోటు వల్ల 32 శాతం మరణాలను తగ్గించవచ్చని గోల్డెన్ హావర్లో ఇచ్చే ఇంజక్షన్ టెన్ క్టి ప్లస్ ప్రాణాలు కాపాడవచ్చు అని సమాజికా ఆరోగ్య కేంద్రం డాక్టర్ తిరుపతి అన్నారు.గురువారం సామాజిక కేంద్రంలో ఛాతీ నొప్పి, ఆయాసం,స్పృహ కోల్పోవడం గుండె దడ వంటి లక్షణాలతో వచ్చిన రోగులకు ఈసీజీ ద్వారా గుండె పోటును గుర్తించి అత్యవసరమైన ఇంజెక్షన్ టెనెక్టిప్లేస్ ను ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలను కాపాడుతుందని 45వేల రూ.ల విలువ గల ఇంజెక్షన్ టెనెక్టిప్లేస్ ను ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతవరకు 9 మంది గుండె పోటు రోగులకు ఇంజెక్షన్ టెనెక్టిప్లేస్ ను ఇచ్చి వారి ప్రాణాలను కాపాడం జరిగిందన్నారు ఈ ఇంజక్షన్2024 మార్చి నుండి అందిస్తున్నామని డాక్టర్ అన్నారుఇంజెక్షన్ ఇచ్చిన తరువాత రోగులను కార్డియాలజీ విభాగం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథ రామయ్య డాక్టర్ భరత్ డాక్టర్ సాయి సుధా డాక్టర్ సరదా గడివేముల మెడికల్ ఆఫీసర్ కిరణ్ నర్సింగ్ ఆఫీసర్ మూర్తుజావలి పారామెడికల్ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో పాఠశాల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్‌లు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు సహకారంతో అభివృద్ధి చెందుతుందని పాఠశాల హెచ్ఎం చంద్రావతి, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ దాదిపోగు రాజేష్‌లు అన్నారు. గురువారం స్థానిక పాఠశాల యందు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గత 15 సంవత్సరాల నుండి కేఈ కుటుంబం సహకారంతోనే అభివృద్ధి పయనంలో నడుస్తుందన్నారు. బాలికల పాఠశాల యందు మరుగుదొడ్లు, క్రీడా మైదానం సౌకర్యం లేనందువల్ల ప్రహరీగోడ వెనుక ఉన్న ప్రభుత్వ భూమిలో విద్యార్థినీల కోసం చదువుతోపాటు వ్యాయామం క్రీడల సౌకర్యం కోసం ప్రగతి ప్రాజెక్ట్ ఆర్థిక సహకారం అందించడంతో బాలికల స్కూల్ ప్రక్కన గ్రావెల్ లెవలింగ్ చేయించారు. అదేవిధంగా విద్యార్థినీల కోసం స్కూల్ టాయిలెట్ నిర్మాణాలు కూడా చేబడుతాయన్నారు. అనంతరం ఇందులో ఎవ్వరి స్వార్థం లేదన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తున్నారని చైర్మన్ అన్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు మాట్లాడుతూ హెచ్ఎం, ఎస్ఎంసి చైర్మన్ చేస్తున్నవి విద్యార్థినీల సౌకర్యార్థం కోసమే అని అన్నారు. చదువుతోపాటు ఆటలు, క్రీడలు విద్యార్థులకు చాలా అవసరమని తెలిపారు. ఇందులో పాఠశాల హెచ్ఎం, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ గాని ఎటువంటి స్వార్థం లేదని విద్యార్థినీల తల్లిదండ్రులు ముక్తకంఠంతో ఖండించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను నడుపుతామని హెచ్ఎం ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో తండ్రి ,కుమారుడు మృతి

### ఒకరోజు వ్యవధితో తండ్రి ముల్లా జహంగీర్ మృతి





**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ఆ కుటుంబానికి గుండె పోటు రూపంలో విధి వక్రించింది. 24 గంటలు గడవక ముందే. తండ్రి కోడుకులను గుండె పోటు రూపంలో మృత్యువు కబలించింది. తెల్లవారితే ఏవరి పనులకు వారు వెళ్ళే వారు. సాఫీగా జీవనం కొనసాగిస్తున్న కుటు ంబాల్లో కుమారుడు ముల్లా రబ్బాని, తండ్రి ముల్లా జహంగీర్ బాషల మృత్యుఘోషను నింపింది. భార్య, ఇద్దరు కుమార్తెలు,కోడలు,మనురాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి మిన్నకుండి పోయారు. ఒక రోజు కాల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కోడు కులు గుండె పోటుతో హఠాత్మరణం పొందిన హృదయ విదారక సంఘటన గురువారం చాగలమర్రి గ్రామంలోని కోటాగడ్డ వీధిలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే కోటగడ్డ వీధికి చెందిన మృతుడు ముల్లా జంహంగీర్ బాష (60) దంపతులకు 4 గురు సంతానం కాగా వారిలో ముగ్గురు బిడ్డలు, ఒక కుమారుడు. వీరిలో 5 సంవత్సరాల క్రితం ఒక అమ్మాయి అనారోగ్యంతో మృతి చెందిం ది. కాగా కుమారుడు ముల్లా రబ్బాని (28)కి చాగలమర్రి గ్రామంలోని భవాని నగర్కు చెందిన తస్లీమాతో మూడు సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. వీరికి 11 నెలల మన్హా అనే చిన్నారి సంతానం కల్గింది. ముల్లా రబ్బాని ఓ ప్రైవేటు కంపెనిలో ఉద్యోగం చేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. ఇలా సాఫీగా జీవనం కొనసాగుతున్న సమయంలో బుధవారం ఇంట్లో నిద్రిస్తున్న ముల్లా రబ్బానికి తెల్లవారుజామున ఉన్నట్టుండి గ్యాస్ట్రబుల్ గుండెపోటుకు గురి కాగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్థానిక కెరళ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యుల తెలపడం చేసేదేమి లేక మృత దేహాన్ని ఇంటికి తీసుకోచ్చి మధ్యాహ్నం అంత్య క్రియలు నిర్వహించారు. దీంతో మనస్థాపంచెంది, కృంగి కృషించి పోయిన తండ్రి ముల్లా జహంగీర్ బాష మనో వేదనతో గురువారం ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుండె పోటుకు గురయ్యాడు. దీంతో భార్య ఇద్దరు కుమార్తేలు స్థానిక కెరళ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని మేరుగైనచికిత్స కోసం నంద్యాలకు తరలించాలని సూచించగా వారు నంద్యాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో తండ్రి జహంగీర్ మృతదేహన్ని అంబులెన్సులో చాగలమర్రికి తరలించి మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు.దీంతో ఒకేసారి రెండు కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి దిక్కు తోచని స్థితి వారి కుటుంబాల్లో నెలకొంది. ఒక రోజు వ్యవధిలోనే తండ్రికోడుకులు ఇద్దరు గుండె పోటుకు గురై మృతి చెందిన వార్త దావణంలా గ్రామంలో వ్యాపిం చడంతో గ్రామ ప్రజలందరూ శోక సముద్రంలో మునిగి పోయారు. సూపర్లు సైతం కండతడి పెట్టక తప్పలేదు ఈ హృదయ విరా గత సంఘటన మరి ఏ కుటుంబానికి రాకూడదని ప్రతి ఒక్కరూ దేవుని ప్రార్థిస్తున్నారు.

# విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్‌పై అవగాహన ఉండాలి

డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్

**డోన్, మేజర్‌న్యూస్:**

విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్‌పై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్ అన్నారు. గురువారం పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, హెల్మెట్ వాడకంపై విద్యార్థులకు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి ప్రమాదాల ప్రధాన కారణాలు, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో డిఈ ప్రతేక సమావేశం



ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ప్రతేక సమావేశంలో ఆర్డబ్లీవ్ఎస్ డిఈ. జీ శ్రీనివాసులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో గురువారం ఇంజిరింగ్ అసిస్టెంట్లతో డిఈ. జీ. శ్రీనివాసులు ప్రతేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ ప్రభుత్వ కార్యాలయాల దగ్గర వెస్ట్ వాటర్ ను ఇంక్కిపోయే విధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయల దగ్గర ఇంకుడు గుంత మాదిరిగా నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, గ్రామంలో మురుగు నీరు ఇంకిపోయే విధంగా ఊరికి చివరన ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఇందులో భాగంగా క్రాస్ రిపేర్‌లో మండల వ్యాప్తంగా వున్నా చేతి పంపులను మరమ్మతుల ను చేయాలనీ సూచించారు. అందులోభాగంగా స్థానిక మండల కేంద్రం లో సర్పంచ్ పాండు రంగన్న ఆధ్వర్యంలో చేతి పంపుకు మరమ్మతులు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆర్ డబ్లీవ్ఎస్. డిఈ జీ. శ్రీనివాసులు,మండల ఆర్డబ్లీవ్ఎస్ ఏఈ. గోనె నాయక్, సర్పంచ్ పాండు రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# అహెూబిలేసుని దర్శించుకున్న మాజీ ఎంపీ గంగుల



ఉత్సవ పల్లకిని మోస్తున్న మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవి క్షేత్ర మైనఅహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పారువేట ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం స్వామి పల్లకి ప్రతాప్ థియేటర్ వద్దకు చేరుకోగానే మాజీ ఎంపీ గంగుల ప్రతాప రెడ్డి దంపతులు, సోదరుడు సుదర్శన్ రెడ్డి, కుమారుడు ఫణి కృష్ణారెడ్డి తదితరులు ఉత్సవ పల్లకిని సాదరంగా ఆహ్వానించి స్వయంగా వారే భుజాన మోశారు. అనంతరం పల్లకిలో వెలిసిన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వాములను వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఎంపిపి గజ్జెల ,కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ నాసారీ వెంకటేశ్వర్లు, అమర్‌రెడ్డి, గొట్లూరు సుధాకరరెడ్డి, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్న



సోదరుడు సుదర్శన్ రెడ్డి తదితరులు

వితరణ కార్యక్రమం జరిగింది. అలన ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి దంపతులు: ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రతాప్ థియేటర్ ఆవరణంలో గురువారం ఉదయం అలనఫుడ్ కోర్ట్ ను మాజీ ఎంపీ గంగుల ప్రతాప రెడ్డి దంపతులు ప్రారంభించారు.

# మా ఆటో మా ఇష్టం అంటే తాటతీస్తా ..ఎస్సై ఓబులేష్

**ఆరుగురు ఎక్కాల్సిన ఆటోలో 20 మంది ప్రయాణం**

**ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం..నిబంధనలు గాలికి..**





**మిడుతూరు, మేజర్ న్యూస్ :** నా ఇష్టం నా ఆటో అంటే ఇంతమంది నైనా ఎక్కించుకుంటాం అధిక చార్జీలు వసూలు చేస్తాం తాట తీస్తానని ఎస్ఐ ఓబులేసు ఆటో వారిని హెచ్చరించారు. మండల కేంద్రమైన మిడుతూరు లో ఆటో వారు అరుగురు డ్రైవర్తో కలిపి ఏడు మందిని తీసుకువెళ్లి సురక్షితంగా ప్రయాణికులను గమ్య స్థానాన్ని చేర్చాలని ఎస్ఐ అన్నారుఇష్టమొచ్చినట్లు 20 మందిని తీసుకువెళ్లి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఆటో సీజ్ చేసి కేసులు నమోదు చేస్తానని ఆటో డ్రైవర్ ల ను హెచ్చరించాడు. గురువారం బ్రహ్మంగారిమఠం వద్ద 14 వాహనాలకు 12,190 రూపాయలను జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు అనంతరం డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి ముఖ్యంగా లైసెన్స్ యూనిఫామ్ ఇన్సూరెన్స్ సి బుక్ గా మెయింటైన్ చేయాలని ప్రయాణికులకు సౌకర్యంగా సురక్షితంగా గమ్యస్థానం చేరేలా ఉండాలని అధిక స్పీడ్ తో వెళ్లి యాక్సిడెంట్లకు గురి కావద్దని ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బయ్య హెడ్ కానిస్టేబుల్ రవూఫ్ కానిస్టేబుల్ కురుమయ్య శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మత్స్యకార్మికుల అభివృద్ధికి కృషి చేస్తా..ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టులో ఉన్న మత్స్యకార్మిక సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం గాజులదిన్నె ప్రాజెక్ట నందు మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు మత్స్యశాఖ డీడీ శ్యామల, జీడీపీ డీఈ విజయ్కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేబీవీ మాట్లాడుతూ మత్స్యకార్మికులు ఉమ్మడిగా కష్టపడి మత్స్య సంపదను మరింత పెంచాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ ప్రాజెక్టులో పెంచే చేపలను ఇతర ప్రాంతాలకు అమ్మకాలు హెూల్ సేల్ గా అమ్మకాలు జరపడం వల్ల కష్ట పడిన మత్స్యకార్మికులకు సరైన ధర లభించకపోవచ్చును కావున ఇక్కడే ఫిషరీష్ రిటైల్ షేల్ బిజినెస్ హబ్ ఏర్పాటు చేస్తే కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మత్స్యకార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు గాను తన వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తామని ఆయన అన్నారు. జిల్లా మత్స్యకార శాఖ డీడీ శ్యామల మాట్లాడుతూ మినిరిటైల్ అవుట్లేట్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ మహిళలకు 60శాతం సబ్సిడీతో రూ. 1.75 లక్షలు రుణాలు అందజేస్తుందని త్రీ విలర్ స్కూటీ కం ఐస్బక్స్ ద్వార పబ్లిక్‌లో ఫిషరీస్ వ్యాపారం చేసుకునేందుకు ఉపయోగం పడుతుందన్నారు. అలాగే ఫోర్ వీలర్ వెహికల్, ఫిష్ రెసాట్రెంట్ ఏర్పాటుకు గాను ప్రభుత్వం 40శాతం సబ్సీడీతో రూ.20 లక్షలు రుణం అందజేస్తుందని తెలిపారు. తక్కువ నీటిలో చేపలు పెంచుకొనే బిజినె స్ చేసుకునేందుకు గాను ప్రభుత్వం బయోపోక్ ద్వార యూనిట్ కు 40 శాతం సబ్సీడీతో రూ. 14 లక్షలు రుణం ఇస్తుందన్నారు. అలాగే మత్స్యకారులు బోట్లు. వలలు కొనుకునేందుకు గాను ప్రభుత్వం రూ.30వేలు అంచజేస్తుందన ఇప్పటి వరకు గాజాలదన్న ప్రాజక్టు మత్స్యకారులకు 16 మందికి ఈ నిధులు వచ్చాయిన్నారు. రాయలసీమ జిల్లాలో మూడు రిజర్వాయర్లను అభివృద్ధి చేసేందుకు ఎంపిగా చేయగా అందులో గాజులదిన్నె ప్రాజెక్టు ఉంది అన్నారు. మత్స్యకార్మికు సహాయక సాకారం అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కు మారస్వామి, ఎంపీడీవో మణిమంజరి, మత్స్యకారసంఘం గౌరవ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ హనుమంతు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు రంగస్వామినాయుడు. స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



మత్స్యకారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

# గోనెగండ్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ప్రజలతో మాట్లాడి గ్రామ సమస్యను తెలుసుకున్న ఎస్పీ**






ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్, గోనెగండ్ల పోలీస్ స్టేషన్ను పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. అందులో ఎన్ని సమస్యత్మాక గ్రామాలు ఎన్ని మండలంలో లాఅండ్ ఆర్డర్ అందుపులో ఉందా అని సీఐ గంగాధర్ ను అడిగితెలుసుకున్నారు. మండలంలోని ఎన్ని గ్రామాలలో పోలీస్ పికెట్ ఉందని అడిగారు. అనంతరం పోలీస్ స్టేషన్కు వచ్చిన మండల ప్రజలతో ఆయన మాట్లాడారు. ఇక్కడ ఎ పంటలు ఆదికంగా సాగు చేస్తారు. గ్రామాలలో పరిస్థితి ఏమిటని అడిగారు గాజులదిన్నె ప్రాజెక్టు, ఎల్లెల్సీ ఉంది కావున ఇక్కడ సాగునీటిని కి ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలు తెలిపారు.

# ఎంఎం మార్ట్ ను పరిశీలించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

**ఎం ఎం మార్ట్ సీజ్**



ఎం ఎం మార్ట్ తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న ఎంఎం మార్ట్ ను నంద్యాల జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు కాసిం వలి వెంకటరాముడు తనిఖీ చేశారు గురువారం పట్టణంలోనే నంద్యాల రోడ్డులో ఉన్న ఎంఎం మార్ట్ ను ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసి సీజ్ చేశారు. రెండు రోజుల క్రితం రెవిన్యూ శాఖ అధికారులు ఎం ఎం మార్ట్ ను పరిశీలించి అందులో పేద ప్రజలకు పంపిణీ చేసే పిడిఎఫ్ బియ్యం ఉన్నాయని సీజ్ చేశారు . బియ్యాన్ని సివిల్ సప్లయ్ శాఖ అధికారులకు అప్పగించారు సివిల్ సప్లై శాఖ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎం ఎం మార్ట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి కాశీం వలి మాట్లాడుతూ ఎం ఎం మార్టులో పిడిఎఫ్ బియ్యం ఉన్నాయని సివిల్ సప్లయ్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. బియ్యాన్ని సేకరించి ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు ల్యాబ్ నుండి 24 రోజుల్లో రిపోర్ట్ వస్తుందని దాని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డి.టి నాగేశ్వరరెడ్డి, ఫుడ్ ఇనిస్పెక్టర్ వలి బాషా, వెంకటరాముడు పాల్గొన్నారు.

# ఆలూరు ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా అధికారి..



మాట్లాడుతున్న జిల్లా ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా అబ్కారీ,మద్య పాన నిషేధ అధికారి మచ్చ సుధీర్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురువారం కల్లు గీత ఉప కులాలకు సంభందించి మద్యం దుకాణాలకు ఎలా దరఖాస్తు చేయడం గురించి మద్యం దుఖానదారులకు సూచించారు. అలాగే ప్రభుత్వం ఎంఆర్‌పి ధరలలో 14 శాతం మార్జిన్ పెంచుతూ మంత్రివర్గం తీర్మానం చేసిందని తెలిపారు. అలాగే కర్ణాటక మద్యం 10 బాక్సులను పట్టుకొని కారు సీజ్ చేసినందుకు సి.ఐ, ఎస్సై, సిబ్బందిని వారు అభినందిం చారు. ఇదే స్ఫూర్తితో నియోజక వర్గంలో అక్రమ మద్యాన్ని గుర్తించి పారద్రోలాలని వారు సిబ్బందికి సూచించారు.

# మైనర్ బాలికపై 70 ఏళ్ళ వృద్ధుడు లైంగిక దాడికి యత్నం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని వల్లంపాడు గ్రామంలో గురువారం 14 ఏళ్ళ బాలికపై 70 ఏళ్ళ వృద్ధుడు లైంగిక దాడికి ప్రయత్నం చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వల్లంపాడు గ్రామానికి చెందిన మైనర్‌బాలిక పొలం పనులకు వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన పక్కిరెడ్డి 70 ఏళ్ళ వృద్ధుడు బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించగా బాలిక కేకలు వేయడంతో చుట్టు పక్కల పొలాలకు చెందిన రైతులు అక్కడికి చేరుకొని వృద్ధుడికి దేహశుద్ధి చేయడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన స్థానిక రేవనూరు పోలీసుల దృష్టికి వెళ్ళడంతో పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

# సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులు నిర్వహించాలి




**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై ప్రజలకు సేవలు అందించాలని కర్నూలు జెడ్పీ సీఈవో నాసరరెడ్డి అన్నారు. గురువారం సాయం త్రం గోనెగండ్ల ఎంపీడీవో కార్యలయంను ఆకస్మిక తనికీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. మండలంలోని సమస్యలను ఎంపీడీవో మణిమంజరిని అడిగి తెలుసుకు న్నారు. మండలంలో బాలాధార్ సేవా కేంద్రాలు ఎలా పనిచేస్తున్నాయి. రోజుకు ఎన్ని బాలాధార్ లు తీస్తున్నారు. సచివాలయ కేంద్రాలలో ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికేట్లు సకాలం లో ప్రజలకు అందజేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో సిబ్బంది. పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం | 07 ఫిబ్రవరి 2025

# జగనన్న హౌసింగ్ భూసేకరణలో అక్రమాలపై విచారణ జరపాలి

- బాధిత రైతులకు న్యాయం చేయండి
- జిల్లా కలెక్టర్‌కు వినతిప్రతం అందచేసిన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



కలెక్టర్‌కు వినతిప్రతం అందచేస్తున్న ఆదోని ఎమ్మెల్యే

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** జగనన్న హౌసింగ్ పథకం ద్వారా 2020లో జరిగిన భూ సేకరణలో భారీగా అవినీతి,అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులకు న్యాయం చేయాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి డిమాండ్ చేశారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషాను ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆదోని నియోజకవర్గంలో జరిగిన అక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 2020లో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇళ్లను అందించే ఉద్దేశ్యంతో పథకాన్ని ప్రారంభించిందని అయితే రాష్ట్రాల అవసరాలను బట్టి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేయాలని నిర్ణయించుకుందన్నారు. ఏపిలో ఈ పథకాన్ని జగనన్న హౌసింగ్ స్కీంగా వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి గృహనిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం భారీ స్థాయిలో భూసేకరణ చేపట్టిందన్నారు. జిల్లాలో వేల ఎకరాల భూమిని సేకరించి అప్పటి వైసిపి ప్రభుత్వం భూసేకరణకు నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో ఆదోని నియోజకవర్గంలో కూడా భారీ స్థాయిలో భూసేకరణ చేశారని అప్పుడు అధికారంలో ఉన్న వైసిపి ఎమ్మెల్యేలు,మంత్రులు, ఎంపిలు ప్రభుత్వ నిధులను అక్రమంగా దోచుకోవడానికి,రైతులను మోసం చేయడానికి కుట్రపన్ని నిధులను దారి మళ్లించారని విమర్శించారు. నియోజకవర్గంలో 178ఎకరాల వ్యవసాయ భూమిని భూసేకరణ నోటీసుల ద్వారా సేకరించిందన్నారు. సర్వేనం. 36 పరిధిలో 65మంది రైతుల నుంచి భూమి సేకరించి సుమారు రూ.24కోట్ల వరకు ఖర్చు చేసిందని అయితే అధికారిక భూసేకరణ ప్రక్రియ మొదలు పెట్టకముందే ఒత్తిళ్లు,బెదిరింపులు,బలవంతపు ఒప్పందాలతో నిధులను అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలు,అవినీతిపై విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్,అధికార ప్రతినిధి పిటి సాయిప్రదీప్,మహిళా నాయకురాలు మాలతి,అరబోలు చంద్రశేకర్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సత్వర చికిత్స కేంద్రాన్ని సందర్శించిన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ



ఆరోగ్య సేవలపై ఆరాతీస్తున్న లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :**

కర్నూలు ప్రభుత్వ ఆసుప్రతి నందు జిల్లా సత్వర చికిత్స కేంద్రం(డిఈఐసి) నందలి వివిధ విబాగాలను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ బి లీలా వెంకట శేషాద్రి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి శాంతికళ అక్కడ పిల్లలకు అందుతున్న ఆరోగ్య సేవలను గురించి వివరించడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులతో అక్కడ పిల్లలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి వారు ఆరాతీశారు. అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను,రిపోర్టులను పరిశీలించారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ బి లీలా వెంకట శేషాద్రి పిల్లలకు అందుతున్న ఆరోగ్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఓ,ఆర్‌బిఎస్‌కె,ఎన్‌సిడి డాక్టర్ శైలేష్ కుమార్,చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సృజన,వైద్యాధికారి డాక్టర్ కీర్తన,డాక్టర్ లక్ష్మిరెడ్డి,సైకాలజిస్ట్ రాజశేఖర్‌రెడ్డి,డిఈఎంఓ శ్రీనివాసులుశెట్టి,డిఈఐసి మేనేజర్ ఇర్ఫాన్,ఎన్‌జీఓ ప్రతినిధులు రాయపాటి శ్రీనివాసులు, సుధారాణి,ఆరోగ్య విద్యాభోదకురాలు పద్మావతి,ఆర్‌కెఎస్‌కె కన్సల్టెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాలను అడ్డుకునే హక్కు ఎవ్వరికి లేదు

■ ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** నిర్మాణాలను అడ్డుకునే హక్కు ఎవ్వరికి లేదు: మాజీ ఎమ్మెల్యే గంగుల అన్నారు.గత వైఎస్సార్సిపి ప్రభుత్వంలో చాగలమర్రిలోని జగనన్న కాలనిలో అర్హులైన నిరుపేద లబ్దిదారులకు పంపిణి చేసిన ఇంటి స్థలాలలో నిర్మించుకుంటున్న ఇళ్ళ నిర్మాణాలను అడ్డుకునే హక్కు ఏవ్వరికి లేదని ఆళ్ళగడ్డ మాజి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం చాగలమర్రికి విచ్చేసిన ఆయనకు ప్రభుత్వ గృహ నిర్మాణ భాదిత లబ్దిదారులు స్థానిక విఆర్ ఓ జగనన్న కాలనిల్లో చేపట్టిన ఇంటి నిర్మాణాలను అడ్డుకోని నిలిపి వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన స్థానిక తహాశీల్దారు రవికుమార్ సెల్ ఫోన్లో మాట్లాడుతూ ఈ విషయమై నంద్యాల జిల్లా కలెక్టర్ తో మాట్లాడితే ఈ నిర్మాణాలను ఆపే హక్కు ఎవ్వరికి లేదని తెలిపారని, మరి మీరెందుకు అడ్డు పడుతున్నారని ప్రశ్నించారు. ఇలా అడ్డుకుంటే చాగలమర్రిలో ఉన్న భాదిత లబ్దిదారులందరితో కలిసి కార్యాలయం ఏదుట ధర్నా చేస్తామని ఆయన సూచించారు. ఇలాగే ముత్యాలపాడు గ్రామంలోని జగనన్న లే అవుట్లలో ఇంటి నిర్మాణాలను విఆర్ ఓ అడ్డు కున్నారన్నారు. వాటికి సంబంధించి వ్యాజ్యాన్ని హైకోర్టులో దాఖలు చేయగా కోర్టు సానుకులంగా స్పందించి ఇంటి నిర్మాణాలకు 2 సంవత్సరాల గడువు ఇంచ్చిందని, వాటి ప్రతులను కలెక్టరుకు సమర్పించామన్నారు. అధికార పార్టీ నాయకుల మాటలు విని ఇలాంటి ప్రజాస్వామ్మ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే ఆదికారులు తగిన మూల్యం చెలించుకోవలిసి మముందని మాజీ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ తెలుగు దేశం నాయకులమాటలు విని ఇలాంటి ప్రజాస్వామ్మ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మాజి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట వైఎస్సార్సిపి నాయకులు జి.కుమార్రెడ్డి, పత్తి నారాయణ, వైస్ ఎంపీపీ ముల్లా రఫీ, వ్యాపారవేత్తలు చక్రం ముల్లా షబ్బీర్ ఆహ్మద్, నాయబ్ రసూల్, ఎంపీటిసి సభ్యులు లక్ష్మిరెడ్డి, ఫయాజ్, గౌస్పీర్, మైనారీటి సెల్ జిల్లా అధ్యక్షుడు షబ్బీర్, యువజన అధ్యక్షుడు షరీఫ్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ. ఉప సర్పంచ్ జబ్బార్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.




# చోరీ కేసును ఛేదించిన పోలీసులు




**బనగానపల్లెమేజర్, న్యూస్:** బనగానపల్లె పట్టణంలో నవంబర్ 14వ తేదీన పట్టపగలు కొండా పేటలో కోగాని కుమారి ఇంటి దొంగతనం కేసులో దొంగిలించ బడిన మూడు తులాల బంగారు ఆభరణాలు 15 తులాల వెండి పట్టీలు వీటి మొత్తం విలువ సుమారు 1,70,000వేల రూపాయలు చోరీకి గురయ్యాయి. అయితే బనగానపల్లె సి.ఐ ప్రవీన్ కుమార్ ఎస్.ఐ దుగ్గిరెడ్డి మరియు క్రైం టీమ్ చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. గురువారంనాడు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సి.ఐ ప్రవీన్ కుమార్ మాట్లాడుతూ ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన బుడత మద్దిలేటి కుమారుడు బుడత మనోహర్ పట్టుకొని అతని వద్ద నుండి చోరీకి గురైన ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితుడిపై గతంలో కూడా కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితున్ని రిమాండ్‌కు తరలిస్తామన్నారు. బనగానపల్లె పట్టణంలో ప్రజలు వేరే గ్రామాలకు వెల్లేటప్పుడు ఇంటిలో బంగారం, వెండి, డబ్బు ఉంచకుండా వాటిని లాకర్‌లలో కానీ బ్యాంకులోకి పెట్టుకోవాలని రాత్రివేళ క్రింద ఇంటికి తాళం వేసి పైన ఇంటిపై నిం్రదించేటప్పుడు దొంగతనాలు జరిగే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్‌మేళా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఈనెల 11వ తేదీ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బీఎస్సీ, బీసీఎ, బీబీఎ, బీకాం, బీటెక్, ఎంబీఎ, ఎంటెక్ విద్యార్థత కలిగిన వారు బెంగుళూరుకు చెందిన హియామీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలన్నారు. 11వ తేదీ ఉదయం 9గంటలకు శ్రీవివేకాంద ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు తెలిఈపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్బయ్య, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, డీన్ ప్రగతిరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి కుమార్, పాల్గొన్నారు.



